క్లుప్తంగా

సమస్యను తెలియజేశారు.. పరిష్కరించారు



కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డు

పుల్లంపేట : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తోంది. పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లె పంచాయతీలోని చొప్పావారిపల్లె గ్రామస్తులు స్మశానానికి స్థలం కావాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేయడంతో వెంటనే స్పందించిన తహసీల్దార్ నరసింహకుమార్ సర్వే నెంబరు. 776లో 50 సెంట్లు భూమిని స్మశానానికి కేటాయించారు. దీంతో గ్రామస్తులు కటారు చంద్రమౌళి, కటారి సిద్దయ్య, కటారి వెంకటరమణ, కంభం కృష్ణమూర్తి, కటారి నరసింహులు, పెంచలయ్యలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, నాయకులు, తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్‌ఓ సోమశేఖర్‌రెడ్డి హద్దులు చూపించి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

పంచలింగాల కోనేరులో పూడికతీత పనులు

సిద్దవటం : నిత్యపూజాస్వామి కోనలోని పంచలింగాల వద్దున్న కోనేరులో ఆదివారం పూడిక తీత పనులును చేపట్టామని మాచుపల్లె గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రికి వచ్చే భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి యేటా కోనేరును శుభ్రం చేస్తామన్నారు. పూడిక తీసి, పాత నీరుని తోడి తరువాత కోనేరులోకి వచ్చిన నీటిని బ్లీచింగ్ చేస్తామని తెలిపారు. అంతేగాకుండా శివరాత్రి మరుసటి రోజు మాచుపల్లె గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

నేడు అభయాంజనేయుని విగ్రహ ప్రతిష్ట

రామాపురం : మండల పరిధిలోని సరస్వతిపల్లె హరిజనవాడలో నేడు అభయాంజనేయ స్వామి నూతన విగ్రహాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, రాజా, పెంచలయ్య, మహేష్, రెడ్డయ్య, రెడ్డిశేఖర్‌లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు, మండలవాసులు పిలుపునిచ్చారు.

ఆర్థికసాయం అందజేత



మృతుని కుటుంబ సభ్యులకు చెక్కు, సరకులు అందజేస్తున్న సహచర విద్యార్థులు

పుల్లంపేట : స్థానిక ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాలలో 1982– 83 బ్యాచ్‌కు చెందిన సహచర విద్యార్థి వెంకట రమణ ఇటీవల మృతి చెందడంతో ఆ బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థులు ఆదివారం వెంకటరమణ కుటుంబానికి రూ. 1.2 లక్షలు చెక్కుతోపాటు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించి మానవత్వం చాటుకున్నారు. వెంకటరమణ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెంకటరమణ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొంది ఇటీవలే మరణించారు. తమ సహచర విద్యార్థి మృతిపట్ల సమాచారం అందుకున్న ఆనాటి సహచర విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయుడు మునిరత్నం, సహచర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బండలాగుడు పోటీలు

సిద్దవటం : మండలంలోని శివునిపల్లె గ్రామం వద్ద ఉన్న కాశిరెడ్డినాయన స్వామి ఆలయం ఆరాధన ఉత్సవాలలో భాగంగా సోమవారం వృషభ రాజములచే బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం చెక్కభజన, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. మధ్యాహ్నం నుంచి జరిగే బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

రైతుపై దాడి

బి.కొత్తకోట: ఓ రైతు పోలంలో అక్రమంగా ప్రవేశించి దాడిచేసి ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రామమోహన్ ఆదివారం తెలిపారు. కోటావూరు పంచాయతీ నాయనబండ్లపల్లెకు చెందిన రైతు టి.నారాయణ (54)కు కాండ్లమడుగు వద్ద 45 సెంట్ల పొలం ఉంది. శనివారం సాయంత్రం పొలంలోకి కొంతమంది అక్రమంగా ప్రవేశించి తమపై దాడిచేశారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు తొమ్మిది మంది నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

సమస్యల పరిష్కారానికే సచివాలయ వ్యవస్థ

- 90 శాతంకుపైగా హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీదే
- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

పెనగలూరు : ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90శాతానికి పైగా నెరవేర్చి ప్రజలకు న్యాయం చేశామని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఎస్‌ఆర్ పురంలో పెంచలకోన ఆలయ మాజీ డైరెక్టర్ గణపతిరెడ్డి రంగారెడ్డి, ఎస్‌ఆర్ పురంకు చెందిన బాబుల్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలలో 90శాతానికిపైగా నెరవేర్చి ప్రజల మన్ననలు పొందారన్నారు. అలాగే సోమశిల బ్యాక్ వాటర్ నుంచి పెనగలూరు, చిట్వేలి మండలాల చెరువులలోకి నీరు నింపుతూ కోడూరు ప్రాంతంలోని గ్రామాలకు తాగునీటిని ఏర్పాటు చేసేందుకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్నిరకాల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను గ్రామాల్లోనే ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. కొన్ని పచ్చమీడియాలు పనిగట్టుకొని చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శించడం శోచనీయమన్నారు. మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమచేసి వారి ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతగానో తోడ్పడుతున్నారన్నారు. అభివృద్ధి పథకాలను కులమతాలకు, పార్టీలకు అతీతంగా అమలుపరచడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లేబాకు శ్రీనివాసులు రెడ్డి, పెంచలకోన మాజీ డైరెక్టర్ గణపతిరెడ్డి రంగారెడ్డి, బాబుల్ రెడ్డి, పెనగలూరు వైస్ ప్రెసిడెంటు జేపూరు చిన్న వెంగల్ రెడ్డి, నందలూరు మండలాధ్యక్షులు మేడా భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఓజీ శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు నరసారెడ్డి, సిద్దవరం వెంకటేశ్వరరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కోడిచెన్నయ్యగారిపల్లె ముకుంధర్ రెడ్డి, నాగినేని మురళీ, వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు: లూథరన్ చర్చిలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల



పెనగలూరు: గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రాన్ని చదువుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఐకమత్యంగా ఉండాలి

రైల్వేకోడూరు : పవిత్ర స్థలమైన దేవాలయాలలో గ్రూపులుగా విడిపోయి ప్రార్థన చేయడం అనర్థమని ఆదివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్‌ఏఎల్‌సీ లూథరన్ చర్చిలో విడివిడిగా ప్రార్థన చేస్తున్నారని, ఇది సమర్థనీయం కాదని అందరూ ఒకటే ఆరాధనను నిర్వహించాలని సూచించారు. తనను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుతాడు అనే వాక్యం రీతిగా ఆరాధన దేవుని ఆధారమై ఉండాలన్నారు. సంఘమంతా కూడి ప్రార్థనాలు చేయాలని మనస్పర్థాలు, గొడవలకు తావులేకుండా దైవ సన్నిధిలో గడపాలని తెలిపారు. సంఘం బలంగా ఉంటే సమాజం కూడా బలంగా ఉంటుందని పేర్కొన్నారు. చర్చిలో ఒకే ఆరాధనను నిర్వహించడం శుభదాయకమని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగించాలని సంఘస్తులను, సంఘ పెద్దలను కోరారు. అనంతరం పాస్టర్ పి.ప్రభాకర్, చైర్మన్ కన్నా, సెక్రటరీ విజయ్‌కుమార్, సంఘస్తులు భాను, రత్నం, సాల్మన్, బాస్కర్ తదితరులు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులను గజమాలతో సన్మానించారు. అనంతరం చర్చిలో కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు.

8 మంది జూదరుల అరెస్ట్

కలకడ : కోడిపందెం ఆడుతున్న 8 మందిని జూదరులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సిటి స్వామి తెలిపారు. వివరాలిలాఉన్నాయి. ఆదివారం సాయంత్రం మండలంలోని ఎనుగొండపాళ్యం పంచాయతీ రంగప్పగారిపల్లె సమీపంలో కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బంది రమేష్, శ్రీనివాసులు, యోగేష్,రాజేంద్ర, తాతయ్య, ప్రతాప్ తదితరులతో దాడి చేశారు. కోడిపందెం ఆడుతున్న వారి నుంచి రూ.7,470 నగదు, రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రామసముద్రం: మండలంలోని చెంబకూరు పంచాయతీ టేకుపల్లి సమీపంలోని చెరువులో కోడిపందేలు ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రవీంద్రబాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెరువు దగ్గర ఉన్న ఖాళీ ప్రదేశంలో కోడిపందేలు ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. జూదరులను అరెస్ట్ చేసి వారి నుంచి రెండుకోడి పుంజులు, రూ.2300 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. జూదమడితే కఠిన చర్యలుంటాయని ఎస్‌ఐ హెచ్చరించారు.

సిద్దవటం సీహెచ్‌సీలో భోజన సౌకర్యం



వెంకటసుబ్బారెడ్డి

సిద్దవటం : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఈనెల 8వ తేదీ నుంచి పేషంట్లకు ప్రభుత్వం భోజన సౌకర్యం కల్పించనున్నదని సిద్దవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వివిధ రకాల జబ్బులతో వైద్యం కోసం వచ్చి, అడ్మిట్ అయిన పేషంట్లకు ప్రతి రోజు డాక్టర్ల సూచనల మేరకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఆసుపత్రిలో 9 మంది స్పెషలిస్టు డాక్టర్లు, ఇతర సిబ్బందితో కలిపి మొత్తం 52 మంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాత్రి వేళల్లో డాక్టర్‌లు అందుబాటులో ఉన్నారని వారి పరివేక్షణలో వైద్యం అందుతుందన్నారు. మహిళలకు మహిళా డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడ డాక్టర్ల సూచనల మేరకు పలు రకాల పరీక్షలు ల్యాబ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నారన్నారు.

ఏఎన్‌ఎంలకు యాప్‌ల భారాన్ని తగ్గించండి

రాయచోటి అర్బన్ : గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలకు ఫీల్డ్‌వర్క్ నిర్వహణకు అడ్డంకిగా మారుతున్న ఆన్‌లైన్ యాప్‌ల నిర్వహణ భారాన్ని వెంటనే తొలగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏఎన్‌ఎంలు మదర్ అండ్ చైల్డ్ సర్వీసెస్ ఫీల్డ్‌వర్క్‌లో భాగంగా వివిధ సర్వేలు చేయడానికి ఇబ్బందిగా ఉన్న యాప్‌లను తొలగించాలని కోరారు. రోజువారీ పనుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతోపాటు రోజుకు 3సార్లు బయోమెట్రిక్ వేసేందుకే ఏఎన్‌ఎంలకు విధినిర్వహణ సమయం సరిపోతోందన్నారు. వీటితో విధులకు ఆటంకం కలుగుతోందని, దీంతో అధికారులు నోటీసులు ఇస్తుండటం దారుణమన్నారు. ఏఎన్‌ఎంల సమస్యలను గుర్తించుకొని పనిభారం తగ్గించాలంటూ కోరారు. లేకుంటే ఉద్యమబాట పడుతామని హెచ్చరించారు.

ధర్నాను జయప్రదం చేయండి

ఫేస్‌యాప్‌ను వెంటనే విరమించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న (సోమవారం) అంగన్‌వాడీలు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ చంద్రశేఖర్, ఎ.రామాంజులు ఒక ప్రకటనలో తెలిపారు. ధర్నాలో అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దళితుల సమస్యలు పరిష్కరించండి

చిన్నమండెం : అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న దళితుల సమస్యలను పరిష్కరించేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ దళితమిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని కలిబండ దళితవాడ, మాలపల్లె తదితర గ్రామాల్లో పల్లె పిలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు సమస్యలపై వారు ఆరా తీశారు. ఆయన వెంట రాయలసీమ ఇన్‌చార్జ్ నాగభూషణం, రెండు జిల్లాల ఇన్‌ఛార్జ్ నాగేశ్వర్, జిల్లా అధ్యక్షులు కిశోర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, ప్రచార కార్యదర్శి రెడ్డప్ప, కార్యదర్శి మధుసూధన్, పట్టణ అధ్యక్షుడు లోకేష్, చిన్నమండెం మండల అధ్యక్షులు నరసింహులు, ఉపాధ్యక్షులు శంకరయ్య, రామాపురం మండల అధ్యక్షులు రెడ్డిప్రసాద్, వెంకటేష్, అజయ్‌కుమార్, రాంప్రసాద్, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.



దళితవాడలో మురికికాలువను పరిశీలిస్తున్న నాయకులు

పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయండి



సంకల్పదీక్ష చేస్తున్న యూటీఎఫ్, ఫ్యాప్టో నేతలు

రాయచోటి అర్బన్ : ప్రభుత్వం ఉద్యోగులకు పాతపెన్షన్ పద్ధతినే అమలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ జీపీఎస్‌ను ఒప్పుకోబోమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్, జబాబీలు అన్నారు. ఈనెల 3న విజయవాడ గన్నవరం వద్ద చేపట్టదలచిన సంకల్పదీక్షను పోలీసులు నిరంకుశంగా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఆదివారం రాయచోటి తహసీల్దార్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ నేతలు సంకల్పదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సీఎం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాతపెన్షన్ పద్ధతి (ఓపీఎస్)ని అమలు పరచాలన్నారు. ఓపీఎస్‌ను అమలు చేసే వరకు యూటీఎఫ్ పోరాటాన్ని ఆపదంటూ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా జనరల్ సెక్రటరీ రవిశంకర్, సీపీఎస్ జిల్లా కన్వీనర్ రమణమూర్తి, గౌరవాధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, కార్యదర్శి చంద్రశేఖర్, నేతలు వెంకటరమణ, నాగేంద్ర, కిఫాయత్, రెడ్డిముని, సుధాకర్, శ్యాంసుందర్, ఇర్ఫాన్, రెడ్డిబసవయ్య, మున్నిరత్నం నాయుడు, బాబాజాన్, రమణ, శంకరయ్య, రఫీక్‌ఖాన్, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

జంప్‌రోప్‌లో విద్యార్థుల విశేష ప్రతిభ

- బంగారు పతకాలు సాధించిన ముగ్గురు విద్యార్థులు

గాలివీడు : షిర్డీలో జరిగిన నేషనల్ చాంపియన్‌షిప్ జంప్‌రోప్ విభాగంలో గౌతమ్ విద్యార్థులు ముగ్గురు బంగారు పతకాలు సాధించినట్లు యాజమాన్యం షింటో ఇమ్మానుయేల్, థామస్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన రెడ్డి వినోద్, నంద కిషోర్, వాసు నాయక్‌లు బంగారు పతకాలు సాధించగా తేజ, హనీఫ్‌లు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వీరిలో వాసు నాయక్ అమెరికాలో జరిగే అంతర్జాతీయ క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల క్రీడా ప్రతిభ పాఠవాలు ఘనమైనవని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



బంగారు పతకాలతో విద్యార్థులు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

పీలేరు రూరల్ : వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు లయన్ వర్రా గురివిరెడ్డి ఇండోర్‌స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఏపీ మాస్టర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో పీలేరు క్రీడాకారులు ప్రతిభ చూపారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా తరపున పీలేరుకు చెందిన కె. రఫీ, చిత్తూరుకు చెందిన వేణుగోపాల్ జోడీ మెన్స్ డబుల్స్ విభాగంలో విశేష ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచి బహుమతులు పొందినట్లు వారు తెలిపారు. టోర్నమెంట్ నిర్వాహకులు సింగం భాస్కర్‌రెడ్డి, గురవారెడ్డి, జిలానీ చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసా పత్రాలు పొందారు.

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



చిన్నమండెం: భక్తులకు దర్శనమిస్తున్న మల్లూరమ్మ

సంబేపల్లె : మండల కేంద్రంలోని దేవరరాయి నల్లగంగమ్మ ఆలయంలో ఆదివారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. వేకువజామునే ఆలయాన్ని వేపాకులతో ఆలయ ప్రాంగణమంతా శుద్ధి చేశారు. అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అర్చకులు, అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



సంబేపల్లె: ప్రత్యేక అలంకరణలో దేవరరాయి నల్ల గంగమ్మ

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పుల్లంపేట : మండల పరిధిలోని కోటగడ్డపై వెలసిన అభయాంజనేయస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు ఆదివారం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడం ఆనవాయితీ. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.



పుల్లంపేట: ప్రత్యేక అలంకారంలో అభయాంజనేయుడు

మల్లూరమ్మకు ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామం మాండవ్యానదిపై కొలువైన మల్లూరమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మొక్కుబడులు తీరిన వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

నేడు పాటూరులో గడప గడపకు మన ప్రభుత్వం

నందలూరు(రాజంపేట) : ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగే గడప గడప మన ప్రభుత్వం సోమవారం పాటూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. సచివాలయం (కోడ్ 11190160) పరిధిలో ప్రతి గడపకు ఎమ్మెల్యే వెళ్లనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

వైభవంగా కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

సిద్దవటం : మండలంలోని జ్యోతి గ్రామ శివారులో వెలసిన జ్యోతి సిద్దవటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీశైల భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి ఉత్సవమూర్తులకు వైభవోపేతంగా కల్యాణం నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం ఈఓ లవన్న ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం స్వామి వారి కల్యాణం జరిగింది. ఉత్సవమూర్తులను అలంకరించి గణపతి పూజ, కంకణాధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి పూజా కార్యక్రమాలతో వేద పండితులు సుబ్రమణ్యం శర్మ, పవన్‌కుమార్‌శర్మ, ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ, అర్చకులు మణికంఠ స్వామి, పర్వతయ్యస్వామి, సిద్దేశ్వర స్వామి, ప్రవీణ్‌కుమార్‌శర్మల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి కల్యాణం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్బమ్మ, రవిశేఖర్‌రెడ్డి, స్థానిక ఎస్‌ఐ తులసీ నాగప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

13 నుంచి గులామ్ అలీషా దర్గా ఉరుసు

మదనపల్లె సిటీ: స్థానిక చిత్తూరు బస్టాండు వద్దనున్న గులామ్ అలీషా దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 13 నుంచి ప్రారంభమవుతున్నట్లు దర్గా ముకాన్‌దార్ దస్తగిరి తెలిపారు. 13న గంధం, 14న ఉరుసు, 15న తహలీల్ ఫాతెహా జరుగుతుందన్నారు. గంధం రోజును అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

అప్పర్ భద్రతో 'సీమ'కు ముప్పు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పు ఏర్పడుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5300 కోట్లు కేటాయించడంతో రాయలసీమ నీటి వనరులకు ముప్పు ఏర్పడుతుందన్నారు.

నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు

రాయచోటి అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మికుల జిల్లాస్థాయి సమావేశం ఆదివారం రాయచోటిలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు ఉన్న క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల చిన్నచూపు చూడడమే కాకుండా కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుండడం తగదన్నారు. కరోనాతో భవన నిర్మాణ రంగం కుదేలై కార్మికుల జీవనం భారమైందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు పాటిస్తూ సంక్షేమ బోర్డు నిధులను నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వినియోగించాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికుల సంఘం నేతలు గాలిచంద్రయ్య, బత్తల వెంకటరమణ, నరసింహులు, సుబ్రమణ్యం, మునీంద్ర, నాగభూషణం, రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీరాములు

గంగమ్మ జాతరకు మొదలైన ఏర్పాట్లు



దర్శనమిస్తున్న గంగమ్మ



భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న రేకుల షెడ్డు

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 21, 22 తేదీల్లో జరిగే జాతర ఏర్పాట్లను వైఎస్‌ఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, రామాపురం ఏపీఓ సురేంద్రనాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ఆలయ ఈఓ రవీందర్ రాజులు పరిశీలించారు. ఆలయ పూజారులు గంగయ్య, చంద్రశేఖర్, వేమయ్య, సిబ్బంది పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

38 మంది రోగులకు కంటి ఆపరేషన్లు

రాయచోటి అర్బన్ : స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం 38 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఆదివారం ఉదయం లయన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, రాజంపేట, కోడూరు, పీలేరు, వాయల్పాడు, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లోని పలు మండలాల నుంచి 80 మంది హాజరయ్యారు. కంటివైద్యులు సురేష్‌బాబు, భార్గవి, మహాలక్ష్మి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రాజగోపాల్‌రెడ్డితో పాటు వైద్యసిబ్బంది వారికి కంటిపరీక్షలు నిర్వహించారు. వారిలో 38మందికి ఆపరేషన్‌లు అవసరమని గుర్తించి ఆసుపత్రిలో నిర్వహించారు. అలాగే గతంలో కంటిఆపరేషన్లు చేయించుకున్న 60మందికి తిరిగి కంటివైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటిఅద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ స్వరూప్ గుప్తా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, డిస్ట్రిక్ట్ చైర్మన్ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోగులను ఆపరేషన్‌కు సిద్ధం చేస్తున్న వైద్యుడు సురేష్‌బాబు

చేతి వృత్తులు వేల చరిత్రకు గుర్తులు

కురబలకోట: చేతి వృత్తులు వేల చరిత్రకు గుర్తులని వీటిని ప్రోత్సహించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని బీజేపీ రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గ ఇన్‌చార్జి సాయిలోకేష్ అన్నారు. కురబలకోట మండలంలోని అంగళ్లులో ఆదివారం ఆయన టెర్రకోట సీఎఫ్‌సీ సెంటర్‌ను సందర్శించారు. టెర్రకోట కళాకారులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సాదక బాధలను తెలుసుకున్నారు. ఉన్నత స్థాయికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.